జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



* మస్కట్‌లో తెలుగు మహిళ అనుమానాస్పద మృతి * ఉద్యోగం దొరక లేదని విశాఖలో మరో వ్యక్తి బలవన్మరణం * కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తున్న ఘటనలు

# ఉపాధికి వెళ్లి.. మృత్యుఒడిలోకి!

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 12 (వార్త):** జిల్లాలో సరైన ఉపాధి లేక.. ఉన్న ఊరును.. కన్న వారిని వదిలి ఇతర ప్రాంతాలకు పొట్ట చేతితో పట్టుకుని నాలుగు రాళ్లు సంపాదించి కుటుంబాన్ని పోషిద్దామని వెళ్లి.. తీరా అక్కడ వేధింపులు, ఇతరత్రా కారణాలు, సరైన ఉద్యోగం లేక పలువురు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల చోటుచేసుకుంటున్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరి మృతి చెందిన ఘటన పలువురిని కలచివేసింది. మస్కట్‌లో శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలానికి చెందిన ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందగా, సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే..

## మస్కట్‌లో తెలుగు మహిళ..

ఆమదాలవలస మండలం వెదుళ్లవలసకు చెందిన సవలాపురపు నాగమణి మస్కట్‌లో అనుమానాస్పద రీతిలో మృతి చెందింది. ఆమె మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. గత నాలుగేళ్లుగా మస్కట్‌లో నాగమణి పనిచేస్తోందని ఆమె తల్లి తెలిపారు. ఏజెంట్ ద్వారా అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. ఇటీవల నాగమణి ఇంటికి వచ్చి నాలుగు నెలల క్రితం తిరిగివెళ్లినట్లు వివరించారు. పని ప్రదేశంలో గత మూడు రోజులుగా తీవ్ర వేధింపులకు గురవుతున్నట్లు ఆమె చెప్పిందని.. స్వస్థలానికి వచ్చేస్తానని తెలిపిందన్నారు. ఇంతలో ఏం జరిగిందో తెలియదని.. అక్కడి ఏజెంట్ ఫోన్ చేసి నాగమణి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో ఆయన ఫోన్‌లో మాట్లాడి మృతదేహం ఇక్కడికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారని సరోజిని తెలిపారు.



## ఎంబీఏ పూర్తి చేసినా.. సరైన ఉద్యోగం రాకపోవడంతో..

శ్రీకాకుళం జిల్లా కొర్లాం గ్రామానికి చెందిన సంపత్ కుమార్ ఎంబీఏ పూర్తి చేశాడు. తనకు చిన్నప్పుడు నుంచి పెంచి పెద్దవాడిని చేసి చదివించిన తన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని అనుకున్నాడు. ఉద్యోగం సాధించాలనే ఆశయంతో కొన్నేళ్ల క్రితం విశాఖకు వచ్చాడు. నగరంలోని మధురానగర్ లో ఓ ఇంట్లో అద్దెకు నివాసముంటున్నాడు.



ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నాలు చేశాడు. ఆశించిన స్థాయిలో ఫలితం లేకపోవడంతో.. సంపాదన లేక ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. బాధను భరించుకోలేక లోలోన మదనపడ్డాడు. తన గదిలో ఉంటున్న స్నేహితులు వెళ్లిపోయాక ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు సంపత్ కుమార్. స్నేహితుడు తిరిగి ఇంటికొచ్చి చూసేసరికి.. సంపత్ కుమార్ విగతజీవిగా కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ద్వారకా పోలీసులు.. మృతదేహాన్ని పరిశీలించారు. సూసైడ్ నోట్‌ను కూడా గుర్తించారు. ఆనోట్‌లో తన ఉద్యోగం కోసం విశాఖ వచ్చిన సందర్భం, ఆ తర్వాత పడిన కష్టాలను రాసుకొచ్చాడు. దాంతోపాటు.. 'నేను అనుకున్నది సాధించలేకపోయాను. బతకడానికి నగరానికి వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. చివరి సారి నిన్ను చూడకలేపోతున్నా. బాధతో వెళ్తున్నా క్షమించు అమ్మ' అంటూ ఆ లేఖ లో రాసి బలవన్మరణానికి పాల్పడ్డాడు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్య

* హాస్టల్ రూంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని బలవన్మరణం * మృతుడు సృజన్ స్వస్థలం గుంటూరు * విషాదంలో సహ విద్యార్థులు, కుటుంబీకులు * కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎచ్చెర్ల పోలీసులు



ఎచ్చెర్ల మండలంలోని ఎస్.ఎం.పురం వద్ద గల ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ప్రత్తిపాటి సృజన్ బుధవారం ఆత్మహత్యకి పాల్పడ్డారు. ట్రిపుల్ ఐ.టీ క్యాంపస్ లోని హాస్టల్ గదిలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. గుంటూరుకి చెందిన ప్రత్తిపాటి సృజన్ ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. అందరికీతో కలివిడిగా ఉండే సృజన్ సృజన్ బుధవారం ఉదయం స్నేహితులు ఎవరూ లేని సమయంలో గదిలో ఫ్యాన్‌కి తాడుతో ఉరివేసుకున్నారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరుగనుండగా ఆతడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. స్నేహితులు గది తలుపులు కొట్టినా తెరవకపోవడంతో వారు అనుమానించి తలుపులను పగలగొట్టి లోపలకి వెళ్లారు. గదిలో చూసేసరికి ఫ్యాన్‌కి వేలాడుతూ సృజన్ కనిపించాడు. వారు వెంటనే హాస్టల్ సిబ్బందికి సమాచారం అందజేశారు. ఆ తర్వాత చికిత్స కోసం శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సృజన్‌ను పరీక్షించిన వైద్య సిబ్బంది ఆతడు మృతి చెందినట్లుగా ధృవీకరించారు. సమాచారం తెలుసుకున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ధన బాలాజీతో పాటు ఇతర సిబ్బంది ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సృజన్ మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఎచ్చెర్ల పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సృజన్ మృతి సమాచారాన్ని గుంటూరులో ఉండే ఆతడి కుటుంబ సభ్యులకి తెలియజేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ట్రిపుల్ ఐటీకి వచ్చి విద్యార్థి మృతిపై ఆరా తీశారు.



# మృత్యుశకటం





* దైవదర్శనానికి వెళ్లి మృత్యులోకాలకు..
* అచ్చుతాపురం వద్ద ఆటోను ఢీకొన్న వ్యాన్
* ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు
* గుర్రాలపాలెంలో విషాదఛాయలు

**జలుమూరు, నవంబరు12 (వార్త):** దైవదర్శనానికి వెళ్లి మృత్యువాత పడిన ఘటన శ్రీకాకుళం జిల్లాలో చోటుచేసుకుంది. జలుమూరు మండలం అచ్యుతాపురం వద్ద బొలేరో వ్యాన్, ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లావేరు మండలం గుర్రాల పాలెం గ్రామానికి చెందిన భక్తుల బృందం ఆటోలో బయలుదేరి పలు పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటోంది. ఈ క్రమంలో వారి ఆటో శ్రీముఖలింగం క్షేత్రానికి వెళ్తుండగా అచ్యుతాపురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న బొలేరో వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుర్రాలపాలెం గ్రామానికి చెందిన గట్టెం అచ్చయమ్మ, గట్టెం పద్మ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిని నరసన్నపేట ఆసుపత్రికి తరలించారు. అలాగే క్షతగాత్రులను రిమ్స్, జెమ్స్‌కు మెరుగైన వైద్యసేవల కోసం తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆసుపత్రులకు వెళ్లి క్షతగాత్రులకు, మృతుల కుటుంబీకులను పరామర్శించారు. జలుమూరు మండల పరిధిలో రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు, వైద్యులకు మంత్రి ఆదేశాలిచ్చారు.







## పెద్ద దిక్కును కోల్పోయిన పేద కుటుంబం

* లారీ ప్రమాదంలో బైరెడ్ల రమేష్ మృతి
* ఒడిశాలో రాయగడ వద్ద ఘటన
* గొండ్యాలపుట్టుకలో విషాదం



**కవిటి, నవంబరు 12(వార్త):** కవిటి మండలం గొండ్యాలపుట్టుక గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఒక నిరుపేద కుటుంబం లారీ ప్రమాదంలో పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబీకులు రోడ్డున పడ్డారు. లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న అతడు లారీ ప్రమాదంలోనే మృత్యువాత పడడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. వివరాల్లోకి వెళితే కవిటి మేజర్ పంచాయతీ పరిధిలో గుండ్యాల పుట్టుక గ్రామానికి చెందిన బైరేడ్ల రమేష్ (35) ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అదే వృత్తిలో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను చదివిస్తూ అనేక కష్టాలు ఎదుర్కొంటున్నాడు. అతడు కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం నుంచి లారీలో జెసిబి వాహనాన్ని ఎక్కించుకొని జెసిబి ఓనర్ క్లీనర్‌తో కలిసి ఒడిస్సా రాష్ట్రం రాయగడ బయలుదేరాడు. రాయగడ సమీపిస్తుండగా లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో లారీని అదుపు చేసేందుకు రోడ్డు పక్కన ఉన్న చిన్నపాటి కొండను ఢీకొట్టే క్రమంలో అదే లారీపై వెనుకనున్న జెసిబి వాహనం రమేష్‌ను బలంగా ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరూ గాయాలతో బయటపడ్డారు. సమాచారం స్వగ్రామానికి తెలియడంతో గుండ్యాల పుట్టుక నుంచి పలువురు రాయగడ చేరుకున్నారు. మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తీసుకువచ్చి అశ్రునయనాల నడుమ అంత్యక్రియలను నిర్వహించారు. మృతుడికి భార్య మోహిని, పిల్లలు భవిష్య, భవిత, హర్ష ఉన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకొని బాసటగా నిలవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# నిరసన సెగ

* మెడికల్ కళాశాలల ప్రైవేట్‌పరంపై కదం తొక్కిన వైసీపీ * అడుగడుగునా పోలీసు నిర్బంధాలు * నరసన్నపేటలో 600 బైక్‌లతో భారీ ర్యాలీ * పలాసలో మాజీ మంత్రి సీదిరి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ * శ్రీకాకుళంలో ధర్మాన ఆధ్వర్యంలో ర్యాలీ

4లో






## టీడీపీ రాష్ట్ర వాణిజ్య కమిటీ ప్రధాన కార్యదర్శిగా జామి వెంకట్రావు

**పోలాకి, నవంబరు 12(వార్త):** తెలుగుదేశం పార్టీలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న జామి వెంకట్రావుకు రాష్ట్ర వాణిజ్య కమిటీ ప్రధాన కార్యదర్శి పదవి లభించింది. 1983లో నందమూరి తారక రామారావు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీలో చేరిన వెంకట్రావు, నిరుపేదల సేవను తన ధ్యేయంగా చేసుకొని పార్టీ కష్టసుఖాల్లో తోడుగా నిలిచారు. పార్టీకి తన విధేయత, నిజాయతీని గుర్తించిన శాసనసభ్యులు రమణమూర్తికి, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకి, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడుకి జామి వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ నామినేటెడ్ పదవి ద్వారా వైశ్య సమాజం , ప్రజల సేవలో తాను మరింత నిబద్ధతతో పనిచేస్తానన్నారు.

ప్రజల్లో తెలుగుదేశం పార్టీ విధానాలపై అవగాహన పెంచి, పార్టీని ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "లోకేష్ బాబు ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూసే వరకు నేను విశ్రాంతి తీసుకోను," అని జామి వెంకట్రావు ఉత్సాహంగా ప్రకటించారు.



## స్మార్ట్ కిచెన్లతో 'భోజన'కార్మికులకు నష్టం




**మందస, నవంబరు 12(వార్త):** స్మార్ట్ కిచెన్లతో కార్మికులు ఉపాధి కోల్పోతా రని మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు తమ పొట్ట కొట్టొద్దని కోరుతూ మందస ఎంఈవో ఎం.లక్ష్మణరావుకు వినతిపత్రం అందించారు. ఈ ప్రతిపాదన విరమించి, మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేసి, కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.కేశవరావు, మండల కన్వీనర్ పి.దేవేంద్ర, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కె.ప్రభావతి, జె.వరలక్ష్మి, పి.వరలక్ష్మి, జె.స్వప్న, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## 'మిషన్ వాత్సల్య'పై అవగాహన



**మందస, నవంబరు 12(వార్త):** మహిళకు మాతృత్వం వరమని, చట్టపరమైన దత్తత అందుకు మరో మార్గమని వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో యాజక రమణమ్మ అధ్యక్షతన జరిగిన మిషన్ వాత్సల్య బాలల రక్షణ విభాగం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ కారణాలతో పిల్లలను అనవసరంగా చంపే హక్కు ఎవరికీ లేదన్నారు. అలాంటి వారు సమీప ఆరోగ్య కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఊయల్లో వేయవచ్చని, బాలల రక్షిత గృహాలకు ఎవరి ద్వారానైనా అప్పగించవచ్చని, వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పిల్లలు లేని దంపతులు ఎవరైనా చట్టబద్ధమైన దత్తత పొందడానికి శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా బాగుండాలన్నారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా దత్తత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దంపతులు బిడ్డను రిజర్వు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, జిల్లా బాలల రక్షణ విభాగం సిబ్బంది సింగూరు శ్రీనివాసరావు, జనార్దన, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ సర్వే పక్కగా చేయాలి



**జలుమూరు, నవంబరు 12(వార్త):** అక్కురాడలో ఎంపీడీఓ చిన్నమ్మడు మంగళవారం పర్యటించారు. పీఎం ఆవాస యోజన పథకంలో భాగంగా ఇళ్ల సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుంది. అర్హత ఉన్న లబ్ధిదారులకు పక్కగా సర్వే చేయాలని సూచించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డున్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### సిక్కోలు పుస్తక మహోత్సవంలో..

## 'మామిడి' రచనకు చోటు



**మందస, నవంబరు 12(వార్త):** సిక్కోలు పుస్తక ప్రదర్శన–2025లో మందసకు చెందిన ప్రముఖ రచయిత మామిడి కోదందరావు రచనకు చోటు దక్కింది. ఈ నెల 17న శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల జంక్షన్‌లో గల మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే ఉత్కలాంధ్ర సాహిత్య, సాంస్కృతిక సంబంధాలు కార్యక్రమంలో ఆయన రచించిన 'వర్తమానం నుంచి గతం వైపు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ పుస్తకాన్ని ఎం.తిరుపతిరావు పరిచయం చేస్తారని కోదండరావు తెలిపారు.

## అభివృద్ధి, రైతన్న సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

**జి.సిగడాం, నవంబరు 12(వార్త):** పాడి పశువుల రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్ తెలిపారు. బుధవారం ఆనందపురం గ్రామంలో ఉచిత గర్భ కోస వ్యాధుల చికిత్స శిభిరం,ఆడ దూడల ఉత్పత్తి పథకంపై 'అవగాహన సమావేశం పాడి రైతులతో నిర్వహించారు.ఈ కార్యక్రమం శ్రీకాకుళం డివిజన్ డీడీ బి.గణపతిరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడ దూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పశువులకు గర్భ కోసం వ్యాధుల నివారణ పై పలు సలహాలు చెప్పారు.పశువుల లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వలన కలుగు లాభాలను గర్భధారణ రేటు పెంచడానికి పలు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిత్తిరి మంజు, చిత్తిరి మోహన్, జిల్లా పశు రక్త పరీక్షల నమూన అధికారి కిషోర్, ఏడీ రఘునాధ్, జిల్లా బీజేపి కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, పంచాయితీ కార్యదర్శి సాయి కిషోర్, శరత్ చంద్ర, ఉప్పాడ సుమన్, బొడ్డెపల్లి సతీష్ కుమార్, వెంకట్రావు, హేమంత్, సూర్యనారాయణ,వండాన శారద, స్వాతి, పాల్గోన్నారు.




# కదం తొక్కిన వైసీపీ

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ..

- జనసంద్రమైన పలాస
- భారీగా తరలివచ్చిన శ్రేణులు
- ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హోరెత్తిన నినాదాలు
- పోలీసుల ఆంక్షలను ఛేదిస్తూ ముందుకు సాగిన నేతలు, కార్యకర్తలు
- స్తంభించిన ట్రాఫిక్ ..
- కొంతసేపు తీవ్ర ఉద్రిక్తత
- పీపీపీ విధానంతో
- పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం
- కూటమిపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి



**పలాస, నవంబరు 12 (వార్త):** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ నాయకులు పలాసలో బుధవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో కాశీబుగ్గ వైయస్సార్ స్క్వేర్ నుంచి పలాస ఆర్డీవో కార్యాలయం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అడుగడుగునా పోలీసులు ఆంక్షలతో నిర్బంధించనప్పటికీ భారీగా తరలివచ్చిన వేలాది మంది వైయస్సార్సీపీ శ్రేణులు ర్యాలీని విజయవంతంగా నిర్వహించాయి. ఒక దశలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వేలాదిమంది వైసీపీ శ్రేణులు కాశీబుగ్గ మెయిన్ రోడ్‌లో కదం తొక్కడంతో జన సంద్రంగా మారింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విధానంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసిందని, ఇందులో కొన్ని కాలేజీల నిర్మాణానికి దాదాపు 3 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. వీటిల్లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల్లో 2023–24లోనే తరగతులు మొదలు కాగా, 750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒక్కో కాలేజీకి 50 సీట్లు అదనంగా ఇస్తామంటూ జాతీయ వైద్య కమిషన్ ముందుకు వస్తే కూటమి ప్రభుత్వం మాత్రం వద్దంటూ తిరిగి లేఖ రాయడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ నిర్ణయంతో వైద్య విద్యనభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశలపై ప్రభుత్వ నీళ్లు చల్లిందన్నారు. మెడికల్ సీట్లు భర్తీలో సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోటాకు సంబంధించిన జీవోలను అధికారంలోకి రాగానే రద్దు చేసి అన్ని సీట్లు కన్వీనర్ కోటాలోనే భర్తీ చేస్తామన్న కూటమి పెద్దలు చెప్పిన కబుర్లు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించడానికి చాలా కష్టమవుతుందని, దాదాపు భవిష్యత్తులో 2,450 మెడికల్ సీట్లు మన రాష్ట్రంలో పిల్లలకు కోల్పోబోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకంతో ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు అనేక ఇబ్బందులు పడటం ఖాయమని, విద్యార్థులు కూడా మెడికల్ సీట్లు కోల్పోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు. కోటి సంతకాల సేకరణ చేపట్టామని, ఈ నిరసన ర్యాలీతో ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆకాంక్షించారు.అనంతరం పలాస ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు హనుమంతు వెంకట్రావు దొర, జడ్పీ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలన శ్రావణి శ్రీనివాస్‌యాదవ్, వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల వైయస్సార్సీపీ అధ్యక్షులు దువ్వాడ రవి, కె.రాజారావు, దల్లి జానకి రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్లు మీసాల సురేష్, బి. కృష్ణారెడ్డి, వైయస్సార్సీపీ నేతలు సేనాపతి కిషోర్, పి.వి.సతీష్, అందాల శేషగిరిరావు, సౌర డిల్లేశ్వరరావు, మడియ రామకృష్ణ, సారా రవి, సార దూర్వాసులు, ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, రాపాక శేషగిరి, సుజాత పండ, బెల్లాల శీను, గుజ్జు జోగారావు, బమ్మిడి సంతోష్, బమ్మిడి దివాకర్, గౌరీ త్యాడి, సేనాపతి దివ్య, సరస్వతి, జల్లు ఉషారాణి, మామిడి కృష్ణారావు, సిందిరి జగన్, సీర ప్రసాద్, మద్దెల హరినారాయణ, మార్పు కృష్ణ మూర్తి, మజ్జి హేమ్రాజు, మద్దిల బాలకృష్ణ, తిరునగరి సవరయ్య, తూముల శ్రీనివాస్, మల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ ఇళ్లు అందిస్తాం

### -నూతన గృహప్రవేశ కార్యక్రమంలో

### పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**పోలాకి, నవంబరు 12(వార్త):** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ నూతన గృహాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం నాడు పోలాకి మండలం తలసముద్రం గ్రామంలో నూతన గృహప్రవేశలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటి నేడు ప్రకటించడం అభినందనీయమని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇల్లు లేని నిరుపేదలందరికీ నూతన గృహాలు మంజూరు చేస్తామని, స్థలాలు ఉన్నవారికి ఆ స్థలంలోనే ఇల్లు నిర్మించి ఇవ్వడం, ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపడతామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేసిందని, ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పక్కదారి పట్టించడంతో కొన్ని గృహాలు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని గుర్తించి మరో 50 వేల రూపాయలు మంజూరు చేసి పూర్తి చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలోని నిజమైన లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కిల్లి వేణుగోపాలస్వామి, మాజీ సర్పంచులు ప్రగడ సూరిబాబు, భావన ప్రసాదరావు, జల్లు రామారావు, బైరి సుందరరావు, పండి శ్రీనివాసరావు తహశీల్దార్, ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీముఖలింగేశ్వరానికి పోటెత్తిన భక్తులు



**జలుమూరు, నవంబరు 12(వార్త):** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో వెలసి ఉన్న మధుకేశ్వర స్వామి దేవాలయానికి బుధవారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామివారి సర్వదర్శనానికి క్యూలో భారీగా భక్తులు బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల వరకు వేచి ఉన్నారు. కార్తీక మాసం చివరికి చేరడంతో శ్రీకాకుళం జిల్లాలో పలు శైవ క్షేత్రాలకు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఏతే శ్రీముఖలింగేశ్వర ఆలయ ఎండోమెంట్ అధికార యంత్రరంగం భక్తులకు సరియైన వస్తులు కాని మాంచి నీటి సాధుపాయం కాని అలగే భక్తులకు స్వామివారి ప్రసాదం కుడా అంధిచటం లెధు అని భక్తులు వాపోతున్నారు. అలగే వాహనాలు పార్కింగ్ లేకుండ ఇష్టానుసారం రుసుములు వాసులు చేస్తున్నరు అని భక్తులు అవేధన వ్యక్తం చేస్తున్నారు.

## సిఐటియు మహాసభలు విజయవంతం చేయండి

**ఇచ్ఛాపురం, నవంబరు 12(వార్త):** విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి 5 రోజులు పాటు జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుదర్శనం పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురంలో సిఐటియు అఖిల భారత మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగాల.శ్రీనివాసరెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బి.హైమావతి, బాలమణి,వి.హేమలత, సిహెచ్. భారతి, కృష్ణవేణి, నరసమ్మ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవా దృక్పథం కలిగి ఉండాలి




**పలాస, నవంబరు 12(వార్త):** ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సేవ దృక్పథం కలిగి ఉండాలని వక్తలు తెలిపారు. పలాస మండలం హిమగిరి, దానగొర గిరిజన గ్రామంలో, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎస్.బి. ఎస్.వై.ఎమ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి. ప్రవీణ్ కుమారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం యూనిట్ 3, యూనిట్ 1 (ఎన్.ఎస్.ఎస్) ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి, వారం రోజులు సరిపడా కృత్యాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అంకితభావంతో పనిచేసే గుణం కలిగి ఉండడం, సేవా దృక్పథం కలిగి ఉండడం లాంటివి వాలంటీర్లకు తగు సూచనలు సలహాలు అందజేశారు. దీనిలో ప్రత్యేకంగా మున్సిపాలిటీ పరిధిలో గల డాక్టర్ షీలా కంటి వైద్య నిపుణురాలుచే అక్కడ గ్రామస్తులకు కంటి వైద్య పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి మందులు, వారి కంటికి జాగ్రత్తలకు సరిపడా సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక హిమగిరి గ్రామ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు జోగారావు, జగన్నాయకులు, గ్రామ వార్డు మెంబరు జయరాజు, గ్రామస్తులు, వాలంటీర్లు, యూనిటీ ప్రోగ్రాం ఆఫీసర్లు బి. ధర్మారావు, వంకల రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సాయం



**పలాస, నవంబరు 12(వార్త):** కాశీబుగ్గ 11వ వార్డుకు చెందిన నిరుపేద ఒడియా బ్రాహ్మణ బాధిత కుటుంబానికి స్థానిక జై జగన్నాథ బ్రాహ్మణ సంఘం సభ్యులు బుధ వారం రూ.30వేల ఆర్థిక సాయం అందజే శారు. ఇటీవల కుటుంబ యజమాని లోక నాథ త్యాడి ఆనారోగ్యంతో మృతి చెంద డంతో వారి కుటుంబానికి నగదు సాయం చేసినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఆధ్యక్షుడు చంద్రశేఖర్ త్యాడి, కార్యదర్శి బాబురావు పండా, సభ్యులు నిత్యానంద్ పండా, ప్రసాద్ పాత్రో, రాజేష్ పండా, హరిశంకర్ త్రిపాఠీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనం

**-రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, నవంబరు 12 (వార్త):** వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, టిడిపి పార్టీలో చిచ్చు పెట్టేందుకు వైసిపి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన టిడిపి క్లస్టర్, బూతు కన్వీనర్, మండల కన్వీనర్లుతో బుధవారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలాస నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చౌదరి బాబ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే, మంత్రులు ముఖ్యమంత్రి వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు వస్తున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. పలాస నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందుకు సహకారం అందిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు నా గొప్ప తనం కాదని నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు పాదాభివందనాలు తెలుపుతున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శత శాతం టిడిపి నాయకులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులకు వేధించడం, కేసులు పెట్టడం టిడిపి నైజాం కాదన్నారు. టీడీపీ నాయకులు కార్యకర్తలను కక్ష కట్టి కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురి చేసినా ధైర్యంగా ఉంటూ పార్టీని నమ్ముకుంటూ ముందుకు నడిపించారని కొనియాడారు. కష్టపడిన వారికి పార్టీ పదవులు ఇస్తుందని, అందుకు ఉదాహరణ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, సప్ప నవీన్, దాసరి తాతారావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ డొక్కరి శంకర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్ గాలి కృష్ణారావు, బూర్ల కిష్ణంరాజు, పలాస నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం పట్టణాధ్యక్షుడిగా ధర్మతేజ



**ఇచ్ఛాపురం, నవంబరు 12(వార్త):** అఖిల భారతీయ యాదవ సంఘ ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అధ్యక్షులుగా కాళ్ళ ధర్మ తేజను నియమించారు.వివరాల్లోకి వెళ్తే బుధవారం సోంపేట వి. బి ఆర్ కల్యాణ మండపం లో జరిగిన యాదవుల ఆత్మీయ సమ్మేళనం లో పట్టణాధ్యక్షుడిగా భాద్యతలు అప్పగిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎం ఎల్ సి నర్తు రామారావు ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్మ తేజ మాట్లాడుతూ తన పై నమ్మకం తో ఇంతటి భాద్యత ఇచ్చినందుకు అఖిల భారత యాదవ సంఘం నాయకులకు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఇచ్ఛాపురం పట్టణం లో సంఘ బలోపేతనికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు లాగా వెంగల్ రావు పాల్గొన్నారు.

## తేలుకుంచిలో వైద్య శిబిరం



**ఇచ్ఛాపురం, నవంబరు 12(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కలశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం తెలుకుంచి గ్రామం లో 3వ రోజు ఉచిత వైద్య శిబిరం ని ఏర్పాటు చేసారు .డాక్టర్ కళ్యాణి అద్వర్యం లో 76 మంది గ్రామస్తులు శిబిరాన్ని సందర్శించి ఉచిత బి పి, షుగరు టెస్ట్ చేసారు. ఈ శిబిరాన్ని ఎంపీడీఓ ప్రభాకర్ సందర్శించారు. గ్రామం లో విద్యార్థులు ఓటర్ అవగాహన కార్యక్రమం ని నిర్వహించి ఇంటికి వెళ్లి 43కొత్త ఓటరు లు చే ఫారం 6 నింపారు. సాయంత్రం గ్రామస్తులకు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణ రెడ్డి,ఎన్ ఎస్ ఎస్ పి వో పాండవ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై కళా జాతా



**సంతబొమ్మాళి, నవంబరు 12 (వార్త):** సైబర్ మోసాలపై కళాజాత శ్రీకాకుళం జిల్లా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు నౌపడ ఎస్బిఐ బ్రాంచ్ లో సైబర్ మాసాలపై రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాతర బుధవారం నిర్వహించారు.బృందం వారిచే వీధినాటిక మ్యాజిక్ షో జానపద గీతాలు ద్వారా ప్రజలకు వివరించారు. వివిధ కాలేజీల్లోనూ జడ్పీహెచ్ హైస్కూల్లోనూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు తెలియని వారికి ఈకేవైసీ చేస్తాము అని అడిగిన , ఓటిపి అడిగిన ఎవరికి చెప్పకండి అన్నారు.డిజిటల్ అరెస్టులు నమ్మకండి అని, పార్సిల్ లో మాదకద్రవ్యాలు ఉన్నాయి డబ్బులు కట్టండి అని ఎవరైనా బెదిరించిన నమ్మకండి అని తెలియజేశారు. అలాగే ఏపీకే ఫైల్స్ ద్వారా బ్లూ రంగులో వచ్చే లింక్ ని క్లిక్ చేయకండి అని కళా జాతర ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నౌపడ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జె. అజయ్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి సురేష్‌కుమార్**



**పలాస, నవంబరు 12 (వార్త):** రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి సురేష్ కుమార్ అన్నారు. బుదవారం పూండి గోపదంపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను తరగతి గదులు, మౌళిక సదుపాయాలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించి తర్ఫీదు చేయాని అన్నారు. ప్రయోగాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, ప్రయోగాల ద్వారా వారు సిద్ధాంతాన్ని ఆచరణలో పెడతారు, సృజనాత్మకంగా ఆలోచించడంలో, సమస్యలను పరిష్కరించడంలో, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడంలో సహాయపడతాయిని అన్నారు. ఇంటర్ బోర్డు ప్రకారం తరగతులు, స్టడీ ఆవర్స్ పూర్తిస్థాయిలో నిర్వహించాలని అన్నారు. సకాలంలో పాఠ్యాంశాలు భోదించి వాటి పై పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని అధ్యాపకులకు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీమేశ్వరరావు రామేష్ పట్నాయక్, ఆధ్యాపకులు కేశవరావు, జానీ, తదితరులు పాల్గొన్నారు.



## కరవంజ మోడల్ స్కూల్ కేంద్ర బృందం పరిశీలన

**జలుమూరు, నవంబరు 12 (వార్త):** పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ కరవంజలో కేంద్ర బృందం సోమవారం పర్యటించింది. పాఠశాల కార్యకలాపాలు, సౌకర్యాలు, విద్యార్థుల ప్రతిభను సమీక్షించిన ఈ బృందం పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే ఎన్సిసి, స్కౌట్ విద్యార్థులు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించింది. తరువాత పీఎం శ్రీ పథకం ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తరగతి గదులు, ల్యాబొరేటరీలు, పాఠశాల గ్రంథాలయం, కిచెన్ షెడ్, బాలికల వసతిగృహం, క్రీడా మైదానాన్ని సందర్శించారు. విద్యార్థుల ప్రాజెక్టులు, శుభ్రత, శిక్షణా పద్ధతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో పీఎం శ్రీ కేంద్ర కమిటీ డైరెక్టర్ శ్రీమతి శ్రీకళ వేణుగోపాల్, ప్రాంతీయ అధికారి రాజేందర్ కుమార్ వర్మ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీ విజయ్ చౌదరి, శ్రీ బి. విజయ్ భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఏ. రవిబాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. ఎస్. శశిభూషణ్, ఉప విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయ్ కుమారి, కేంద్ర రాష్ట్ర పరిశీలకులు డా. ఎస్. ప్రసాద్, శ్రీ పి. రమేష్, ప్రిన్సిపల్ ఆర్. శివకుమార్, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ ప్రసాదరావు, మాధవరావు, స్థానిక సర్పంచ్ జుట్టు నేతాజీ, గ్రామ పెద్దలు జుట్టు అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. కేంద్ర బృందం పాఠశాల అభివృద్ధి చర్యలపై ప్రశంసలు వ్యక్తం చేస్తూ, విద్యా ప్రమాణాలను మరింతగా పెంచేందుకు అవసరమైన సూచనలు ఇచ్చినట్లు సమాచారం.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పలాస, నవంబరు 12(వార్త):** పలాస నియోజకవర్గ పరిధి లో సి. ఎం. ఆర్. ఎఫ్ నుండి వైద్య ఖర్చుల కొరకు 12 మంది లబ్ది దారులకు రూ. 10,85,000/- లు విలువైన చెక్కులను ఎంఎల్ఏ గౌతు శిరీష చేతుల మీదుగా బాధితు కుటుంబాలకు బుధవారం అందజేశారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే ఆ కుటుంబం మొత్తం తీవ్రమైన కలత చెందుతుందని, కుటుంబం లో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం బాధాకరమని, ఆ కుటుంబానికి కష్టం కలిగినప్పుడు పెద్దకొడుకుగా ఆదుకుంటానని, ఇచ్చిన మాట నిలుపుకుంటూ, సత్వరంగా సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని కోరుకుంటూ ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బులను అందజేసి కష్ట కాలంలో తమ కుటుంబాలాను ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ, సకాలంలో స్పందించి సి. ఎమ్ . ఆర్. ఎఫ్ నుండి చెక్కులను మంజూరు చేయించిన తనకు ఎమ్మెల్యేకి లబ్దిదారులు మిక్కిలి ధన్యవాదాలు. తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏ పి టి పి సి చైర్మన్ వజ్జ బాబురావు, కుతుమ లక్ష్మ ణ్,పైరుకట్ల విఠల్, దువ్వాడ సంతోష్ నాయుడు, బూర్ల కృష్ణంరాజు, లోడగల కామేష్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పాటించాలి



**ఇచ్ఛాపురం, నవంబరు 12(వార్త):** మండలం డొంకురు క్లస్టర్ పరిధిలో ఉన్న సన్యాసిపుట్టుగా, మరియు . కేసుపురం ప్రాథమిక పాఠశాల ల క్లస్టర్ ఇన్ ఛార్జ్ డోంకురు ప్రధానోపాధ్యాయురాలు జి.హేమకుమారి తనిఖీలు నిర్వహించి విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు పరీక్షించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలా విధానంపై తగు సలహా సూచనలు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు తెలియపరిచారు. అలాగే అక్కడ మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థిని విద్యార్థులతో ప్రభుత్వం ప్రకటించిన మెను ఆధారంగా మీకు అందిస్తున్నారా లేదా అనే విషయం పై ఆరా తీశారు. అలాగే పాఠశాల రికార్డులు మరియు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో . పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అరుణ్ కుమార్ పాఠశాల సిబ్బంది మరియు ఎంపీపీ. కేశపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుల, సూర్యారావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



**ఇచ్ఛాపురం, నవంబరు 12(వార్త):** ప్రభుత్వ జూనియర్ బాలురు కళాశాల ప్రిన్సిపాల్ శరత్ బాబు విద్యార్థులకు మానసిక స్థైర్యం కోసం కళాశాల లో ప్రముఖ సైకాలజిస్ట్ , మొటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్ రోజా లిమేష్ చే మోటివేషనల్ తరగతి ని విద్యార్థులకుబోధించారు. ఆమె విద్యార్థులకు మానసిక స్థైర్యం మరియు పరీక్షలకు సంబంధించిన విలువైన సమయాన్ని ఎలా ఉపయోగించాలో మరియు విద్యార్థులకు మత్తు పదార్థములు ఎలా నాశనం చేస్తుందో తెలియజేస్తూ క్రమశిక్షణ ఉంటే ఎలా విజయం సాధించ వచ్చొ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏజీఏంఓ నల్లాన రమేష్ సీనియర్ అధ్యాపకులు బోరుభద్ర సురేష్ కుమార్ పైడి సురేష్ కుమార్ చింతాడ పాపారావు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో ఉజ్వల భవిత




**పలాస, నవంబరు 12 (వార్త):** విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుని ఉజ్వల భవిత అందుకోవాలని డీఐఈవో (జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి) ఆర్. సురేష్ కుమార్ చెప్పారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటి) పొందుతున్న కాశీబుగ్గలోని మాస్టర్ కంప్యూటర్స్ ఎడ్యు సాఫ్ట్వేర్, కమ్యూనికేషన్, టెక్నికల్ నైపుణ్యాలను కూడా నేర్చుకోవడం వల్ల జాబ్ మార్కెట్లో ముందంజలో ఉంటారన్నారు. ఇటువంటి నైపుణ్యాల పెంపొందింపు ద్వారా మాత్రమే వారు “ఉజ్వల భవిత శ్రుళ్ళను” సొంతం చేసుకోవచ్చునాని, భావ వ్యక్తీకరణ, వాక్పటిమ, శ్రవణ నైపుణ్యం, రచనా నైపుణ్యాలు ఇలా నాలుగు ప్రధాన నైపుణ్యాలు ఉద్యోగంలో విజయం సాధించడానికి కీలకం అని అన్నారు. ఈ నైపుణ్యాలతోనే యువతకు ఉన్నత స్థాయి అవకాశాలు వస్తాయని, సమాజంలో గౌరవం, అభివృద్ధి కవలత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. భీమేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ గ్రూపు అధ్యాపకులు తమ్మినేని వాసుదేవరావు, ఎన్.జయప్రకాష్ ఆచారి పాల్గొన్నారు.

## పాడుతా తీయగా సీజన్ -27కు దినేష్ ఎంపిక

**పలాస, నవంబరు 12 (వార్త):**పాడుతా తీయగా.... ఆ పేరు వింటే.... మధుర తుషారాలు మనసుకు తాకుతాయి. సప్తస్వరాలు పులకిస్తాయి. తెలుగుజాతికి స్వర నైవేద్యం. గానగంధర్వుల వేదిక... ఈటీవీ పాడుతా తీయగా ఈటీవీతో పాటే సుమారు 3 దశాబ్దాల క్రితం ప్రారంభమై సంగీత ప్రియులకు వేలాది గాయనీ గాయకులను పరిచయం చేసి, అందించిన పాడుతా తీయగా కార్యక్రమం. సీజన్ 27 కోసం 8 నుంచి 14 ఏళ్లలోపు వయస్సు ఉన్న బాల గాయనీ గాయకుల ఎంపికకు ఆడిషన్స్ శ్రీకాకుళంలో ఈనాడు యూనిట్ ద్వారా రెండు నెలల క్రితం అనగా సెప్టెంబరు నెల 18వ తేదీన ఎంపికలు నిర్వహించారు. ఈ ఆడిషన్స్ లో మందస మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన ప్రస్తుతం చత్తీస్గఢ్ రాష్ట్రం భిలాయిలో నివాసం ఉంటున్న గాయని బైపల్లి మీనాక్షి దిలీప్ కుమార్ దంపతుల చిన్న కుమారుడు బాలగంధర్వుడు(13 సంవత్సరాలు) చిరంజీవి బైపల్లి దినేష్ కుమార్ ఎంపిక కావడం విశేషం ఈటీవీ వారి నుండి చిరంజీవి దినేష్ కుమార్ కు ఈనెల నవంబరు 23, 24 తేదీలలో షూటింగ్లో పాల్గొనడానికి, ఈటీవీ వారి రామోజీ ఫిలిం సిటీకు హాజరు కమ్మని ఆహ్వానం వచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి చిరంజీవి బైపల్లి దినేష్ కుమార్ తో పాటు వారి తల్లిదండ్రులు బైపల్లి మీనా, దిలీప్ కుమార్ లు ఈనెల నవంబరు 21వ తేదీన భిలాయి నుండి హైదరాబాదుకు బయలుదేరుతున్నట్టు శ్రీకృష్ణ సాయి మ్యూజికల్ గ్రూప్ వ్యవస్థాపకులు, ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ ప్రముఖ గాయకుడు శ్రీ సాగూరు నారాయణస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్ర ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు లండ రుద్ర మూర్తి, భిలాయి వాడబలిజ జాతీయ సంఘం సంరక్షక మండలి అధ్యక్షులు మొరిపల్లి బాబురావు, భిలాయ్ తెలుగు సమాజ్ అధ్యక్షులు బర్రి జోగారావు, అక్కుపల్లి బాలగంగా ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నటులు, ప్రముఖ గాయకులు బర్రి ఈశ్వరరావు, భిలాయి వాడబలిజ జాతీయ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎల్ జగన్నాధ రావు, పాలక కార్యవర్గ మండలి, ఆంధ్ర స్వాభిమాన్ అసోసియేషన్ భిలాయి వ్యవస్థాపకులు కర్రి ఉమాశంకర్, భిలాయి ఆంధ్ర సాహిత్య సమితి పాలక కార్యవర్గం, రచయిత కవి (శివ జ్యోతి) పువ్వల జోగారావు, భిలాయి ఎర్రముక్కాం సేవా సంఘం పాలక కార్యవర్గ, ఎర్రముక్కాం గ్రామం పంచాయతీ సర్పంచ్, ఎర్రముక్కాం గ్రామ సేవా సంఘం అధ్యక్షులు, పాలక కార్యవర్గం, లలిత కళారంజని కాశీబుగ్గ అధ్యక్షులు బూర్జు కోటేశ్వరరావు, ప్రముఖ రంగస్థలం సినీ కళాకారులు కుమార్ నాయక్, భిలాయిలో గల వివిధ కళా సాంస్కృతిక సామాజిక సంస్థలు హర్షం వ్యక్తపరిచి శుభాకాంక్షలు తెలియజేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## విద్యార్థులకు బరాటం కుటుంబీకుల వితరణ

**శ్రీకాకుళం, నవంబరు 12 (వార్త):** శ్రీకాకుళంనకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బరాటం లక్ష్మణరావు, కుటుంబసభ్యులు కోటబొమ్మాళి మండలం అక్కయ్య వలస ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులకు బుధవారం విద్యా సమగ్ర పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి ఎంఈవో డి.గోవిందరావు, జర్జంగి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ధర్మారావు, హెచ్ఎం గొర్లె మహేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, హరిహర రావు, నాగరాజు, శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ ఐ.సూర్యనారాయణ పాల్గొన్నారు.



# చంద్రబాబూ.. నీ కుట్రలు సాగవు..!

### -నరసన్నపేటలో కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో 600 బైకులతో ర్యాలీ

### -అడుగడుగునా పోలీసుల నిర్బంధాలు

**నరసన్నపేట, నవంబరు 12(వార్త):** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం నరసన్నపేట పట్టణంలో నిరసన జ్వాల భగ్గుమంది. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సుమారు 600 బైకులతో భారీ ర్యాలీ జరిగింది. ఈ నిరసనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మేధావులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ ప్రజా ఉద్యమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు అడుగడుగునా నిర్బంధాలు విధించినా, యువత ఏమాత్రం వెనుకడుగు వేయకుండా, యువనేత మార్గదర్శకంలో ముందుకు కదలింది. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కూడా ఈ నిరసన ర్యాలీలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఉదయం 9.00 గంటలకు నరసన్నపేట పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీని ప్రారంభించారు. పెద్దపేట జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేద్కర్ జంక్షన్, వైయస్సార్ జంక్షన్, కంబకాయ జంక్షన్, పల్లిపేట జంక్షన్, జీసీ హెూమ్ జంక్షన్ మీదుగా ర్యాలీ కొనసాగింది. పోలీసులు పలుచోట్ల ర్యాలీని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, కార్యకర్తలు 'నీ ఆటలు ఇక సాగవు నారా చంద్రబాబు నాయుడు', 'ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ ఈ పోరాటం ఆగదు' అంటూ నినాదాలు చేస్తూ బారికేడ్లను తోసుకుని ముందుకు సాగారు. పేదల భవిష్యత్తు కోసం చేస్తున్న ఈ పోరాటాన్ని ఆపడానికి చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, తమ పోరాట పటిమ తగ్గదని నాయకులు స్పష్టం చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీ ఉదయం 11.00 గంటలకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకుంది. అక్కడ ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్య నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



## కోటి సంతకాలు గవర్నర్‌కు సమర్పిస్తాం



**నరసన్నపేట, నవంబరు 12(వార్త):** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే కూటమి ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. బుధవారం నరసన్నపేటలో జరిగిన ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను స్థాపించడం ద్వారా పేదలకు వైద్య విద్యా అవకాశాలు, వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నందుకు ప్రజల్లో ఆగ్రహం నెలకొన్నదని పేర్కొన్నారు. "ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరణ అయితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుంది, నిరుపేదలకు వైద్య సహాయం కష్టసాధ్యం అవుతుంది," అని ధర్మాన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల మద్దతుతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు. ఈ సంతకాల నివేదికను త్వరలో రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నామని స్పష్టం చేశారు. "ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయంలో మార్పు తేవాలిబీ లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు," అని ధర్మాన కృష్ణదాస్ హెచ్చరించారు.

## ఫస్ట్ ఎయిడ్ కిట్ల అందజేత



**శ్రీకాకుళం, నవంబరు 12 (వార్త):** శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం సింగూరు దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ సింగూరు చైతన్య , డాక్టర్ సింగూరు జోత్స్న శ్రీకాకుళం 1, 2 డిపోలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం-1 వ డిపో మేనేజరు హనుమంతు అమరసింహుడు, శ్రీకాకుళం 2 డిపో మేనేజర్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవాస్ యోజన పథకం ద్వారా గృహప్రవేశం



**పలాస, నవంబరు 12(వార్త):** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంలో 3, లక్ష ల గృహాలు ప్రవేశ కార్యక్రమంలో భాగంగా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో గల పెద్ద ఉదయపురంలో తోట విశ్వనాథం నూతన గృహాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం క్రింద 66 మంది లబ్ధి దారులకు అర్హత పత్రాలను పంపిణీనిచేచారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామరావు, హౌసింగ్ ఈ.ఈ డి. నర్సింగరావు, ఎఇ ఎన్. చంద్ర కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ తరుణ్, డీడీ స్పీ ఎస్ డబ్ల్యూ మధుసుధ న రావు, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు, టీడీపీ ప్రతినిధులు విఠల్, నవీన్ లొడగల కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

**మందస, నవంబరు 12(వార్త):** జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు, బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 14నుంచి 20వరకు మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి చెప్పారు. 14న(శుక్రవారం) ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో అతిథులచే ఉపన్యాసం, మిఠాయిలు పంపిణీ ఉంటుందన్నారు. 15న ఉదయం 10గంటలకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు, గ్రంథాలయ సభ్యత్వం నమోదు చేయబడుతుందని, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యలను స్మరించుట, 10.00 లకు 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడతాయన్నారు. 17న ఉదయం 10గంటలకు కవి సమ్మేళనం, 6,7,8తరగతుల విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు, 18న ఉదయం 10గంటలకు 9, 10 విద్యార్థినీ, విద్యార్థులకు ప్రస్తుత కాలంలో మానవ సంబంధాలు అనే అంశంపై వ్యాస రచన పోటీలు ఉంటాయన్నారు. 19న ఉదయం 10గంటలకు ఇందిరాగాంధి జయంతి, మహిళాదినోత్సవం సందర్భంగా పిల్లలకు రంగవల్లికల పోటీలు, 20న ఉదయం 10గంటల నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు, అక్షరాస్యత దినోత్సవం 'చదవం మాకిష్టం'లో భాగంగా సామూహిక స్వీయపఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, అతిథులచే బహుమతి ప్రధానం చేయబడుతుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు, కార్యక్రమాలు విజయవంతం చేయాలని లైబ్రేరియన్ జె.విజయలక్ష్మి కోరారు. ఎక్కువ సంఖ్యలో గ్రంథాలయంలో మెంబర్లుగా చేరాలని, దాతలు గ్రంథాలయ అభివృద్ధికి పుస్తకాలు, ఫర్నిచర్ విరాళంగా ఇవ్వాలని ఆమె కోరారు. గ్రంథాలయ ఉద్యమం ఆంధ్రనాట విశిష్టతను పొందిందని, దేశంలో ప్రథమంగా గ్రంథాలయాలకు ప్రత్యేక చట్టం ఏర్పాటుకు ఆంధ్ర వారోత్సవాల గ్రంథాలయోధ్యమే స్ఫూర్తి అని, గ్రంథాలయాల విశిష్టత, వాటి ఆవశ్యకతకు అద్దంపట్టే ఈ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## పేదవాడి సొంతిల్లు కలని నిజం చేస్తున్నాం



**పలాస, నవంబరు 12(వార్త):** సొంతిల్లు కొట్టుకోవడం పేదవాడి కళని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మున్సిపల్ పరిధిలో రెండు గృహాలకు భూమి పూజ, కొత్తగా నిర్మించుకున్న గృహాలను గృహప్రవేశ చేసి బుధవారం ప్రారంభించారు.ఇల్లు మంజూరు కాబడి ఎవరైతే సిద్ధంగా ఉన్నారో వారికి కూడా 11 మందికి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడి కళ నెరవేర్చే భాగంగా పేదవాడి కళ నెరవేర్చే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా సామూహికంగా మూడు లక్షల పైచిలుకు గృహప్రవేశాలు చేయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 1,80,000 మాత్రమే ఇంటీ కి ఇచ్చిందని జగన్ లే అవుట్ పేరుతో ఇచ్చిన ఇల్లు ఎక్కడ కూడా పూర్తి కాలేదని అనేక చోట్ల అరకురగా మిగిలిపోయావని, వారందరికీ పూర్తి చేయాలని సొంతింటి కల నెరవేర్చాలని, సంకల్పంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బీసీలకు 50,000 ఎస్సీ ,ఎస్టీలకు 70000 చొప్పున పెంచి అదనంగా ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో మూడు లక్షల ఇళ్లను నేడు గృహప్రవేశం చేయడం జరిగిందని అన్నారు. పలాస నియోజకవర్గంలో 1508 ఇల్లు పూర్తి కాబడి అనేక చోట్ల ప్రారంభోత్సవం నేడు జరిగిందని, 1029 మందికి అదనంగా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం జరిగిందని,రెండు కోట్ల 36 లక్షలు అదనంగా ఇవ్వడం జరిగిందని, గతంలో ఇచ్చిన ఎన్టీఆర్ హౌసెస్ కూడా 3844 ఇల్లుని, ఇప్పటికే వెరిఫికేషన్ చేయించడం జరిగిందని, వీటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గౌత శిరీష ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, తెలుగుదేశం నాయకులు దువ్వాడ శ్రీకాంత్, లోడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, కొవ్వూరు సురేష్, ఎం నరేంద్ర, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


## డీజీపురం పీహెచ్‌సీ వైద్యాధికారి.. విధులకు డుమ్మా

*** సమయపాలన పాటించడం లేదన్న విమర్శలు * ఇక్కడ ఫార్మసిస్టులు, స్టాఫ్‌నర్సులే వైద్యులు**

*** జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం * రోగులకు సక్రమంగా అందని వైద్యసేవలు**

**సంతబొమ్మాళి, నవంబరు12 (వార్త):** దండు గోపాలంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విధులకు డుమ్మా కొట్టడంతో రోగులకు సరైన వైద్యసేవలు అందడం లేదు. ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి ఉంది. దీంతో ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సులు తప్పనిసరి పరిస్థితుల్లో రోగులకు ప్రాథమిక చికిత్సలు అందిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. బుధవారం మీడియా బృందం దండు గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించగా వైద్యాధికారి విధులకు డుమ్మా కొట్టారు. ఇదే విషయాన్ని వైద్యాధికారిని ఫోన్‌లో సంప్రదించగా గురువారం నుండి మూడు








రోజులు సెలవు పెట్టినట్లు తెలిపారు. అయితే బుధవారం 9 గంటల నుంచి 4 గంటలకు విధులు నిర్వహించాల్సిన వైద్యాధికారి మధ్యాహ్నం రెండు గంటలకే వెళ్లిపోవడం విశేషం. వైద్యాధికారి లేకపోయినా వైద్యాధికారి రూములో ఏసీ వేసి ల్యాబ్ టెక్నీషియన్ కూర్చోవడం విశేషం. అదే సమయానికి పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్ వైద్యాధికారిగా మారి ఓ రోగికి ఐరన్ సుక్రోజ్ సెలైన్ పెట్టి వైద్యం అందిస్తున్నారు. పేదలకు వైద్యం అందించాల్సిన వైద్యాధికారులు విధులకు డుమ్మా కొడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం బాధాకరం. దండుగోపాలపురం వైద్యాధికారి



బయోమెట్రిక్ విధానం ఇన్, ఔట్ లొకేషన్, పీహెచ్‌సిలో సీసీ కెమెరా డాటాను జిల్లా వైద్యాధికారులు పరిశీలిస్తే మరిన్ని నిజా నిజాలు బయటికి వచ్చే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వోను మీడియా బృందం వివరణ కోరగా గురువారం నుండి మూడు రోజులు సెలవు తీసుకోవడం వాస్తవమేనన్నారు. బుధవారం అయితే ఎటువంటి సెలవు, అనుమతులు లేవని ఆమె తెలిపారు. అలాగే దండు గోపాలపురం వైద్యాధికారి పనితీరు పరిశీలించి డిఎంఅండ్‌హెచ్‌ఓ దృష్టిలో పెట్టి చర్యలు చేపడతామన్నారు.



## నిరసన సెగ

*** మెడికల్ కళాశాలల ప్రైవేట్‌పరంపై కదం తొక్కిన వైసీపీ * అడుగడుగునా పోలీసు నిర్బంధాలు * నరసన్నపేటలో 600 బైక్‌లతో భారీ ర్యాలీ * పలాసలో మాజీ మంత్రి సీదిరి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ * శ్రీకాకుళంలో ధర్మాన ఆధ్వర్యంలో ర్యాలీ**

**శ్రీకాకుళం/నరసన్నపేట, నవంబర్12 (వార్త):** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం జిల్లావ్యాప్తంగా వైసీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. పోలీసులు అడుగడుగునా నిర్బంధాలు పెట్టినా, వాటిని దాటుకుంటూ ర్యాలీల్లో పాల్గొన్నారు. శ్రీకాకుళం నగరంలో డే అండ్ నైట్ జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ చేశారు. ఇందులో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొనడంతో కేడరంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కోటి గళాల గర్జనలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, యువ నాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడుతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నరసన్నపేట పట్టణంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సుమారు 600 బైకులతో భారీ ర్యాలీ జరిగింది. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కూడా ఈ నిరసన ర్యాలీలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఉదయం తొమ్మిది గంటలకు నరసన్నపేట పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీని ప్రారంభమైంది. పెద్దపేట జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేద్కర్ జంక్షన్, వైయస్సార్ జంక్షన్, కంబకాయ జంక్షన్, పల్లిపేట జంక్షన్, జీసీ హెూమ్ జంక్షన్ మీదుగా ర్యాలీ కొనసాగింది. తహశీల్దార్ కార్యాలయం వరకూ చేరుకుంది. తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

### కోటి సంతకాలను గవర్నర్‌కు అందజేస్తాం: కృష్ణదాస్

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే కూటమి ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. బుధవారం నరసన్నపేటలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో కోటి సంతకాలను సేకరిస్తున్నామన్నారు. ఈ సంతకాల నివేదికను త్వరలో రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తామన్నారు.

## రైతు నేస్తం.. కృషి విజ్ఞాన కేంద్రం

**జి.సిగడాం, నవంబరు 12(వార్త):** పాలఖండ్యాం, సీతంపేట రైతు సేవా కేంద్రాల పరిధి రైతులతో ఆముదాలవలస కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త కిరణ్ కుమార్, జిల్లా వనరుల శాఖ ఎఓ మొదలవలస రేణుక సాయి, అదునిక పంటలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు దృష్టి సారించాయన్నారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల దిగుబడిని పెంచడం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, భూసార పరీక్షలు వంటి అనేక విషయాలపై రైతులకు పలు సలహాలు సూచనలు తెలిపారు. రబీ 2025-26 సీజన్లో మొక్క జొన్న, అపరాలు మెరుగైన పంటల యాజమాన్యం పద్ధతులపై పలు అంశాలు చెప్పారు.రైతులకు శాస్త్రీయ పద్ధతులు, కొత్త వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, దిగుబడులు పెంచడం, వాతావరణ మార్పులు, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ' అగ్రికల్చర్ అసిస్టెంట్ ముంత హరీష్ ,సర్పంచ్ దారబోయిన రెయ్యమ్మ, దారబోయిన ధర్మారావు, గేదేల వెంకట రమణ పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546